వరించుబాలిక మయూరి కాదా" అనుకుంటూ మళ్ళీ ఫొటోనిచూస్తూ. గుండెల మీద పెట్టుకొని నిద్రపోయేడు. ఆ ఫొటో గుండెలమీద పెట్టుకొనకపోతే నిద్రరావడం లేదు బుచ్చిబాబుకి. రోజూ వసంత బుచ్చిబాబు కల్లోకొచ్చి చిలిపి చేష్టలతోటి, కొంటె చూపులతోటి కవ్విస్తూ అల్లరి పడుతోంది. ఫొటో చూడకుండా క్షణం వుండలేక పోతున్నాడు. ఆఫీసులోకూడా ఫొటో పట్టుకుపోతున్నాడు.

ఒకరోజు సడన్‌గా బుచ్చిబాబు ఆఫీసునుంచి రాగానే సుబ్బలక్ష్మమ్మగారు చెప్పిన మాటలు వినగానె బుచ్చిబాబు, వసంత పుష్పక విమానంమీద వెళుతున్నట్టనిపించింది. సాయంత్రం ఐదింటికల్లా వసంత వొస్తోందిట. ఐదింటికి స్టేషన్కి ఎవర్నేనా పంపించంటు ఉత్తరం రాసిందట. వెంటనే ఆఫీసు ఫైళు అన్నీ ఇంట్లోపడేసి అతిగా ముస్తాబై సుబ్బలక్ష్మమ్మగారి దగ్గరకొచ్చి "మీకెందుకండి శ్రమ. నేవెళ్ళి మీ అమ్మాయిని తీస్కొస్తానుగా" అన్నాడు. "ఆఁ మా అమ్మాయి నీకు తెలుసాబాబు" అని సుబ్బలక్ష్మమ్మగారుఅనేసరికి 'అయ్యో నాకుతెలవని వారెవరండి. ఆయినా ఆవిడ మీ కూతురేకదండి. ఆ మాత్రం గుర్తుపట్టలేనా' అంటూ "యింతకీ ఎవ(ంటారు" అని ఆగేడు బుచ్చిబాబు. "నేనేవంటాను బాబు. అసలే ముసల్దాన్నీ ఎలా వెళ్ళాలా అనాలోచిస్తున్నాను. నువ్వే వెళ్ళి తీస్కొస్తానంటే అంతకంటేనా బాబు" అంది. ఇంక బుచ్చిబాబు పరిస్థితి ఎలా వుంటుందో మీరే ఆలోచించండి. సరిగ్గా అయిదింటికల్లా స్టేషన్కి చేరుకున్నాడు. ఇంకో రెండు నిముషాల్లో రైలువస్తోంది అని ఎనౌన్స్ చెయ్యగానే బుచ్చిబాబు గుండె సెకనికి వెయ్యసార్లు కొట్టుకుంటోంది. ఇంతలో రైలు ప్లాట్ ఫారంమీదాగింది. అట్నించి యిటు యిట్నించి అటు ప్లాట్‌ఫారం అంతా వెతికేడు. ఎక్కడా వసంత కన్పించలేదు. ఏదో పనొచ్చి రాలేదేమో. రేపు రావచ్చు. రేపు మళ్ళీ వద్దాంలే అనుకుంటూ ఇంటికొచ్చేడు. "ఏం బాబూ! ఇంతసేపయింది? స్టేషన్‌కి వెళ్ళలేదా? మా వసంతని మా అన్నయ్యే తీసుకొచ్చాడు. అమ్మాయ్ వసంతా! ఇలారా!" అంటూ పిలిచేసరికి పన్నెండేళ్ళ అమ్మాయి పరిగెత్తుకుంటూ వచ్చింది. "ఈ అమ్మాయే మా వసంత" అంది. "ఏంటీ ఈ అమ్మాయి మీ అమ్మాయి వసంతా?" అని ఒక్కసారి లోపలికెళ్ళి "మరి ఈ అమ్మాయెవరు?" అంటూ ఫొటో పట్టుకొచ్చేడు. ఆ ఫొటో చూసి "అరే! ఈ ఫొటో నీదగ్గరకెలా వచ్చింది? పోయిందనుకున్నా! ఈ ఫొటో నా పెళ్ళి చూపులకి తీయించుకుంది" అంటూ బోసినవ్వులమధ్య చెప్పింది మామ్మగారు. ●

---

"రావుగారూ! ఎమ్మే పాసయ్యారు. ఐదేళ్లుగా ఉద్యోగం చేసుకుంటున్నారు- హాయిగా పెళ్ళిచేసుకోకూడదండీ ఈ స్వయంపాకాలూ అవీ కట్టిపెట్టి?"

"అప్పుడే తొందరేముందండీ?

"తొందరెందుకు లేదండీ! ఇప్పుడు మీ వయస్సు ఇరవై ఎనిమిదేళ్ళుకదా! మీరు వెంటనే రెండేళ్ళలోగా పెళ్ళిచేసుకుంటే మీ అర్ధాంగితో రెండేళ్లమాత్రమే ఆనం




దమయమైన జీవితం గడపినట్లవుతుంది తెలుసా?"

"ఎలాగో?"

"మీరు మీ ముప్ఫయవ యేట పెళ్ళి చేసుకొని నలభై దాకా రసమయ జీవితం గడిపారనుకుందాం. నలభై దాటింతర్వాత ఎవరికైనా గాడిద బ్రతుకేగదా?"

"సరే చెప్పండి!"

"ముప్ఫయినుండి నలభైకి పదేళ్ళు. ఆ పదేళ్ళలో మీకు పుట్టబోయే యిద్దరు నలుసులూ రెండేళ్ళు తినేస్తారు. మీ ఆఫీసు టూర్లకీ. మీ ఆవిడ పుట్టింటి ప్రయాణాలకీ ప్రతినెలా తీసుకొనే మూడు రోజుల కేజువల్ లీవుకీ (మీ ఆవిడ తీసుకునే) అడపా దడపా వచ్చే అనారోగ్యాలకీ కలిపి మరో రెండేళ్ళు తీసేయండి. అంటే ఆ పదేళ్ళలో మీకోసం మిగిలేది ఆరేళ్ళు మాత్రమే."

"అయ్యో బాబోయ్."

"ఇంకా వినండి! ప్రతి రోజులో 8 గంటలు ఉద్యోగానికీ మరో రెండు గంటలు ఆఫీసుకి రాడానికీ పోడానికీ, మరో


శ్రీటెక్స్
ఫ్యాబ్రిక్స్
ఇంటింటి
అవసరాలకు...
ఇంటిల్లిపాది
ఆనందానికి...
శ్రీటెక్స్
దుప్పట్లు
శ్రీటెక్స్
తువ్వాళ్ళు
శ్రీటెక్స్
ఫర్నిషింగ్స్
అందానికి...
ఆకర్షణకి...
మన్నికకు...నమ్మికకు
మేలైన రంగులకు
వాడండి!
SreeTex
ఉత్పత్తిదారులు:
ఓ.జి. టెక్స్‌టైల్స్
(ప్రై) లిమిటెడ్.
సేలం-636006



పేకముక్కలు రావడం నిజమైన అదృష్టం కాదు ఎప్పుడు బల్లదగ్గరనుండి లేచి ఇంటికి వెళ్ళాలో తెల్సినవాడు అదృష్టవంతుడు.

—జాన్ హే

*   *   *

ఒకమంచి ఉపాధ్యాయుడు వేయిమంది పూజారులకన్నా మిన్న.

—రాబర్ట్ జీ. ఇంగర్సాల్

*   *   *

మతం లేకుండా సైన్సు కుంటిది - సైన్సు లేకుండా మతం గ్రుడ్డిది.

—ఐన్‌స్టయిన్

*   *   *

నేను ఏది వింటానో అది మరచిపోతాను. దేన్ని చూస్తానో దాన్ని నమ్ముతాను. ఏది చేస్తానో దాన్ని అర్థం చేసుకుంటాను.

—చైనా సామెత

*   *   *

దేనికైనా ఆశ్చర్యపోని మనిషి దేన్నీ అద్భుతంగా చేయలేడు.

—ఎడ్‌మండ్ హణ్ణీ

*   *   *

చరిత్రలో స్వర్ణయుగాలు రావచ్చు. పోవచ్చు. జీవితంలో స్వర్ణయుగం ఎప్పుడూ వుంటుంది యువతరంలో ప్రేమ వున్నంత కాలం జీవితం స్వర్గమయమే.

—బల్వర్

*   *   *

క్రమశిక్షణ అనేది బయటకు కనబడే లోపలి ప్రవర్తన.

—సామెత

సేకరణ :

—జి. సత్యనారాయణ

## నిమ్మతొనలు!

సూర్యుడి చుట్టూ సహస్రకిరణాల
కాంతి పుంజాలు.
చంద్రుడి చుట్టూ అనేకానేక
తారల సమూహాలు
నటుడి చుటూ నిత్యనూతన
సితారల సందోహాలు.

—'మాధవీ సనారా

అరుగంటలు నిద్రకీ తీసేస్తే రోజులో రమారమి పదహారు గంటలు మీవి కానట్లే కదా?"


"అవునూ!"

"ఆ మిగిలిన ఆరేళ్ళలో మూడోవంతు మాత్రమే మీది. అంటే రమారమి రెండేళ్ళుమాత్రమే మీరు అన్యోన్యంగా గడపడానికీ, అర్థం చేసుకునేందుకూ.... అదపా దడపా తగూలాడుకుందికీ, పూర్తిగా అవకాశం ఉండే టైము. ఒక్క మాటలో చెప్పాలంటే మీరు నిజంగా జీవించే జీవితం."

"కళ్ళు తెరిపించారు గురూజీ! ఇవాళే మా నాన్నకి ఉత్తరం వ్రాసేస్తా. పెళ్ళి చూపులకు ఏర్పాట్లు చేయమని!"

["ఈ కథ వయసు ముదిరిన బ్రహ్మచారులకు కళ్ళు తెరిపించడానికేగాని.... మెదడుకు మేత పెట్టే సమస్యకాదని విమర్శకులకి మనవి"] ●

## అంతులేని మరోకథ



జలసూత్రం పద్మావతి

మరోసారి 'వాచ్' చూసుకున్నాడు రామారావ్.

వర్షం వదిలేట్టులేదు. ఈ 'టైమ్'కి ఆదిశేషయ్యగారింట్లో పిల్లలకు పాఠాలు చెబుతూ వుండవలసింది. సగం దూరం వచ్చేసరికి వర్షం. ఈ టైప్ ఇన్‌స్టిట్యూట్ వసారాలో నిలబడ్డాడు. వర్షం మీద మహా మంటగా ఉంది రామారావ్‌కి. 'మైండం'తా పిచ్చి పిచ్చిగా తయారైంది. ఆకాశాన్ని నాలుగ్గా చించి మూలకు విసిరేయాలని పిస్తుందతనికి. మేఘాల్ని చిత్తు కాగితాల్ని నలిపినటు నలిపి డస్ట్‌బిన్‌లో తోసేయాలనిపిస్తుందతనికి. రామారావ్ చేసే 'స్రరియలిస్ట్' ఆలోచనల్లో 'రేషనాలిటీ' ఉండాల్సిన అవసరమే లేదు. అతని ఓపికను పరీక్షిస్తుందా అన్నటు వర్షం మరింతెక్కువైంది అతని 'అసహనం' అంతగానూ ఎక్కువౌతూ ఉంది. వర్షమూ, రామారావ్ కోపమూ ఒకదాంతో ఒకటి పోటీ పడుతున్నాయ్

"ఆ ముసలిపీనుగ రెండు నిమిషాల్లేటైనా వాచ్చూస్తాడు" ఆదిశేషయ్యని మనసారా ముఖం వాచేలా చివాట్లెయ్యాలని రామారావ్ చిరకాల వాంఛ.

రామారావ్ గ్రాడ్యుయేట్.

రామారావ్ నిరుద్యోగి.

రామారావ్ ట్యూషన్లు చెప్పుకుంటూ బతుకీడుస్తున్న ఇరవైమూడేళ్ళ ముసలి యువకుడు.

వాచ్ వైపూ, ఆకాశంవైపూ, మార్చి మార్చి చూస్తున్నాడు రామారావ్.

"ఛీ! ఏం బతుకైపోయింది. ఈసారైనా బాగా చదవాలి. జనరల్ నాలెడ్జి పుస్తకాలు తిరగెయ్యాలి. రోజుకో 'ఎస్సే' రాయాలి. 'బ్యాంక్' పరీక్షలో తప్పక పాసై కాలరెగరేసుకోవాలి."

ఉద్యోగమొచ్చిన తర్వాత తనేం చెయ్యాలో వూహిస్తున్నాడు రామారావ్. 'రవిగాడిలా టేప్‌రికార్డర్ కొనాలి. 'బీటిల్స్' మ్యూజిక్ నుంచి 'పాప్ సాంగ్స్' దాకా 'రికార్డ్' చెయ్యాలి. సవితముందు ఇంగ్లీష్‌సాంగ్స్ పాడి ఆ కళ్ళలో మెరుపు చూడాలి. తాను చాలాచాలా యెదిగిపోవాలి. పెంగ్విన్ వాళ్ళేసిన సాహిత్య పుస్తకాలన్నీ కొనాలి. సైకాలజీ బాగా చదవాలి. 'ఫ్రాయిడ్', 'యాంగ్'ల్ని తలోకి వడబోసుకోవాలి. తనకన్ని విషయాలు తెలియాలి. అందరూ తనను చూసి ఆశ్చర్యపడాలి....'

ఓ గంటసేపు రామారావ్ ఓ కల తర్వాత మరో కల కంటూనే కోపాన్ని తగ్గించుకున్నాడు. వర్షం తగ్గింది. ఆకాశం